క్లుప్తంగా

బడారాంమందిర్‌లో గోసేవ



నిజామాబాద్ రూరల్: నగరంలోని బడారాం మందిర్ గోశాలలో ఆదివారం గోకుల్ గోసేవ సమితి సభ్యులు గోవులకు గోసేవ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు టి.రామ్మో హన్, కోశాధికారి బాలశేఖర్, శంకర్, దయాకర్, శ్రీధర్, వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత



నిజామాబాద్ రూరల్: శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పండ్లు, బిస్కె ట్లను 62 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు బాలకృష్ణ, రాజేశ్వర్, సురేశ్, యాదకర్, సత్యనారాయణ, విజయవ ర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐపీఎస్ అధికారికి సన్మానం



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) గ్రా మానికి చెందిన ఐపీఎస్ అధికారి దాసరి ముర ళీధర్‌ను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదోన్నతులు పొందాలని వారు ఆకాంక్షించా రు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు గుత్ప ప్రసాద్, గంగా నర్సయ్య, కృష్ణం రాజు, దివా కర్, పసూల భూమయ్య, బాలకృష్ణ, గోపాల్, గోవర్ధన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పితృ అమావాస్య

సిరికొండ: పితృ అమావాస్యను మండల ప్రజలు నిర్వహించారు. స్వర్గస్తులైన కుటుంబ సభ్యుల ఆత్మ శాంతించాలని రకరకాల వం టలు, పిండి వంటలు చేసి వారికి నైవేద్యంగా సమర్పించారు. బియ్యం, రకరకాల కూరగా యలు, ఇతర వస్తువులను బ్రాహ్మణులు, అయ్యవార్లకు దానం చేశారు.

అయ్యప్ప సేవా పరివార్ సమావేశం



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ సాయి అయ్యప్ప ఆలయంలో ఆదివారం అయ్యప్ప సేవా పరివార్ జోనల్ లెవెల్ సమా వేశం నిర్వహించారు. సమావేశానికి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్ర చార సభ తెలం గాణ రాష్ట్ర కమిటీ జాతీయ అధ్యక్షు డు అయ్యప్ప దాస్ హాజరై మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా అయ్యప్పతత్వం ప్రతి ఒక్కరి లో జ్ఞానాన్ని, దైవత్వాన్ని అందిస్తుందని అన్నారు. అయ్యప్ప సేవలో నడవాల్సిన విషయాలు, గురుస్వాముల బాధ్యతలు, అయ్యప్ప, మణికంఠ, ధర్మశాస్త్ర సంబంధమైన వివరాల గూర్చి సంఘ సభ్యులకు వివరిం చారు. సమావేశంలో ఆదిలాబాద్, ని ర్మల్, కేరళ, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి సభ్యులు హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త పోలా విఠలరావు గుప్తా, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోగినేని హనుమంతరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలరావు, రాష్ట్ర అధ్యక్షుడు రాజు, జాతీయ కార్యవర్గ సభ్యులు బీర్కూర్ గంగాధర్, శంకర్, సుబ్ర హ్మణ్యస్వామి, బర్ల రమేశ్, అంజి బాబు, వీర బాబు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,14,800	వెండి(కిలో)	1,36,000
22 క్యారెట్స్	1,06,005	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	50	100	దోసకాయ	25	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	80	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	35	70
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	70	140	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	30	60
పుదీనా	50	100	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

ఉద్యమ కొండ.. లక్ష్మణ్ బాపూజీ

- బాపూజీ వర్ధంతి సభల్లో వక్తలు



జిల్లా కేంద్రంలో నివాళులు అర్పిస్తున్న బీజేవైఎం నాయకులు



జిల్లా కేంద్రంలో టైగర్ నరేంద్ర పద్మశాలి పోరాట కమిటీ సభ్యులు

నిజామాబాద్ నాగారం/ ధర్పల్లి/ నిజామాబాద్ రూరల్/ సుభాష్‌నగర్: స్వాతంత్యోద్యమం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న అలుపెరగని వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువరు వక్తలు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న అమరవీరుల పార్క్‌లో బాపూజీ విగ్రహానికి మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపల్లి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాపూజీ ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, బొడ్డు గంగాధర్, రాజేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లిలో మండల కేంద్రంలో పద్మశాలి సంఘం సభ్యులు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహిం చారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్య క్షుడు నారాయణ, ఉపాధ్యక్షుడు భూమేశ్వర్, సభ్యులు ఆనంద్, మహేశ్, రవి, స్వామి శంకర్ తదితరులు పాల్గొన్నారు. కొండా లక్ష్మన్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ కమిటీ ఆదేశాల మేరకు నగరం లోని వినాయక్‌నగర్‌లో ఉన్న లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలలువేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సిలివేరి గణేశ్, అందె నరేందర్, అంకం రాజేందర్, గజం శ్రీకాంత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. టైగర్ నరేంద్ర పద్మశాలి పోరాట కమిటీ ఆధ్వర్యం లో వినాయక్‌నగర్‌లో ఉన్న బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో సభ్యులు భీమర్తి రవి, కూరపాటి రమేశ్, కొండి రమేశ్, కోట నగేశ్, గొంట్యాల రమేశ్, పెంటి బాల్‌రాజ్, డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, అంకం రాజేందర్, వాసం రవీందర్, గజం శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు. మాజీమంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ జాతిపిత అని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పల్నాటి కార్తీక్ అన్నారు. లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న విగ్రహాల పార్క్ వద్ద ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బల హీన వర్గాల ఆశాజ్యోతిగా చేనేత రంగాలకు చేయూతనిచ్చి, సహకార రంగాల అభివృద్ధి చేసి ఈ దేశానికి సేవా చేశారన్నారు. కార్యక్రమంలో నాయ కులు బొట్టు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్లు ఎనగం దుల మురళి, సిరిగాధ ధర్మపురి, మాస్టర్ ఆరుష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో నివాళులు అర్పిస్తున్న మజ్దూర్ జనతా పార్టీ నాయకులు



నివాళుర్పిస్తున్న బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ కమిటీ జిల్లా కన్వీనర్ సిలివేరి గణేశ్



ధర్పల్లిలో నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

అసౌకర్యాలకు నిలయాలు.. ప్రభుత్వ కార్యాలయాలు



ఇందల్వాయి తహసీల్ కార్యాలయంలో ఉన్న కుక్క



పీహెచ్‌సీలోనే కాల్చిన మెడికల్ వ్యర్థాలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఇందల్వాయి : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అసౌక ర్యాలకు, అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. దీంతో నిత్యం పలు సేవల నిమిత్తం వెళ్లే ప్రజలు అక్కడ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వస తుల లేమికి తోడు పరిశుభ్రత చర్యలు చేపట్టకపోవ డంతో కార్యాలయాల ఆవరణలు చెత్తా చెదారా లతో నిండి పోతున్నాయి.

గ్రామాల నుంచి మండల కేంద్రం వరకు..

గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలకు, ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాలు లేక అరకొర సౌకర్యాలు ఉన్న అద్దె భవనాలనే వాడుతున్నారు. చాలా కార్యాలయాల్లో మూత్రశాలు లేక పోవడం, వేచి చూసేందుకు సరిపడా స్థలం లేకపోవడంతో ప్రజలు అసహనానికి లోనవుతున్నారు. నిత్యం చెత్త సేకరించక పోవడం, పోగైన చెత్తను అక్కడే తగలపె ట్టడం వంటి చర్యల వల్ల పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. మండల కేంద్రంలో తహ సీల్, మండల పరిషత్ కార్యాలయాలు, ఆరోగ్య కేం ద్రాల్లో వసతులు, పరిశుభ్రతపై ప్రజలు బహిరం గంగానే విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

పక్కా భవనాలు నిర్మించాలి

ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు అక్కడ అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిం చాలి. వసతుల కల్పనకు తోడు, నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి.

ఏళ్లు గడుస్తున్నా అదే తీరు..

ఇందల్వాయి మండలంతో పాటు నూతన గ్రామ పంచాయతీలు ఏర్పడి ఎనిమిదేళ్లు గడు స్తున్నా నూతన ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పంచాయతీ భవనాలు నిర్మించకపోవడం తో ప్రజలతో పాటు అధికారులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పక్కా భవనా లపై ప్రజా ప్రతినిధులు ఎన్నో హామీలు ఇస్తున్నా ఇప్పటి వరకు నెరవేరక పోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి నెలకొంటు న్నాయి.

ఏబీవీపీ నాయకుల సంబురాలు



పటాకులు కాలుస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల్లో ఏబీవీపీ ఘన విజయం సాధించడంతో స్థానిక ఏబీవీపీ నాయకులు ఆదివారం ఎన్టీఆర్ చౌరస్తాలో సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో ఏబీవీపీ ప్యానెల్ అన్ని స్థానాల్లో క్లీన్‌స్వీప్ చేస్తూ ఘనవిజయం సాధిం చిందని అన్నారు. దేశంలో విద్యార్థులు, యువత అంతా జాతీయ భావాన్ని కోరుకుంటున్నారని దానికి ఈ విజయం నిదర్శనమని అన్నారు. కార్య క్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శి సమీర్, కంతే శ్వర్ జోనల్ ఇన్‌చార్జ్ దుర్గదాస్, ఏబీవీపీ నాయకులు అశోక్ అనిల్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యాదిలో..



పాటలు పాడుతున్న సాంస్కృతిక సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు

నిజామాబాద్ రూరల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కవులు, కళాకారుల పాత్ర పై సాంస్కృతిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవ న్‌లో కమిటీ సభ్యులు రాధా కిషన్ అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో అరుణోదయ, ప్రజారాజ్య మండలి అరుణోదయ సంస్కృతి సమాఖ్య భాగ స్వామ్య సంఘాల నాయకులు దాసు, సిరపలింగం , అబ్దుల్, చరణ్, నర్సారెడ్డి ఆధ్వర్యంలో పాటలు పాడారు. తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డు కొమరయ్యను, అమరవీరులను స్మరిస్తూ సాంస్క తిక సభను ప్రారంభించారు. సభలో ముఖ్యఅతి థిగా మేకల రామస్వామి పాల్గొని మాట్లాడుతూ.. నాటి తెలంగాణలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూస్వామ్య విధా నానికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించారని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో అబ్దుల్, కె.గంగాధర్, నతా నియల్, గోపాల్, బండమీది నరసయ్య, పోశెట్టి, మార్క్స్, శ్యామ్, సంజీవ్, దప్పు గంగారాం, శివశం కర్, ప్రజానాట్యమండలి కళాకారులు గంగారాం, లక్ష్మణ్, ఆర్గాన్ అంజన్న, డోలక్ నర్సింగ్, చంద్ర కళ, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలను అరికట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న విఠల్ గౌడ్

రుద్రూర్: గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలను అరిక ట్టాలని గీతా పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేం ద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గీతా పనివా రాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిలాలోని ఆర్మూర్ ప్రాంతంలో వీడీసీల ఆగడాలు మితిమిరి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్‌లో గౌడ గీత వృత్తిదారులపై దాడులు జరిగాయని వాపోయారు. కార్యక్రమంలో టీజీఎస్ నాయకులు బి.వెంకగౌడ్, శ్రీధర్‌గౌడ్, ప్రకాశ్‌గౌడ్, గంగాప్రసా ద్‌గౌడ్, రాజాగౌడ్, సాయికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పడకల్‌లో క్రీడాకారుల విజయోత్సవ ర్యాలీ



పడకల్‌లో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్, జక్రాన్‌పల్లి, కలిగోట్ గ్రామాల్లో ఆదివారం క్రీడా పోటీల విజ యోత్సవ ర్యాలీలు నిర్వహించారు. పడకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వ హించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొం దిన వివిధ పాఠశాలల క్రీడాకారులు విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. ఆయా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అభినందించారు. జక్రాన్‌పల్లిలో తేజస్ స్కూల్ క్రీడాకారులు విజయోత్సవ సంబురాలు చేపట్టారు. కార్యక్రమంలో పడకల్ పీజీ హెచ్‌ఎం సురేందర్ రెడ్డి, పడకల్ పీడీ శ్రీనివాస్, నాయకులు పురుషో త్తంరెడ్డి, విఠల్, బోండ్ల శ్రీధర్, అరుణ్, వీడీసీ సభ్యులు రాజేశ్వర్‌గౌడ్, నాగేశ్, తిరుపతిరెడ్డి, ప్రణీత్, గోపి, భాస్కర్, శివ, రవి తేజస్ స్కూల్ కరస్పాండెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. వానర మూక!

- గ్రామస్తులపై దాడి చేస్తున్న వైనం
- ఇబ్బందిపడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



సిరికొండలో ఇళ్లపై సంచరిస్తున్న కోతులు

సిరికొండ : సిరికొండ మండల కేంద్రంతో పాటు తూంపల్లి, కొండాపూర్, గడ్కోల్, కొండూర్, పెద్ద వాల్గోట్, మైలారం తదితర గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా నెలకొంది. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ కోతులు దర్శనమిస్తున్నాయి. ఇళ్లలోకి, దుకాణాల్లోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకె ళ్తున్నాయి. కోతుల బారి నుంచి తప్పించుకోవడా నికి పొద్దాస్తమానం తలుపులు వేసుకొని ఉండాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో రోజురోజుకు కోతుల సంతతి బాగా పెరిగిపోతున్న దని, వాటి బారి నుంచి తప్పించుకోవడానికి నానా అగచాట్లు పడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లపైన పెంకులను తొలగిస్తు న్నాయని, నానా హంగామా సృష్టిస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇళ్ల ఆవరణలో ఉన్న పండ్ల చెట్ల నుంచి పండ్లు అన్నీ తినేస్తున్నాయని, కూరగాయ లను వదలడం లేదని ప్రజలు ఆవేదన చెందుతు న్నారు. దాబాల పైన ఆవరణలో ఏవైనా పంట ఉత్పత్తులను ఆరబెడితే చిందరవందర చేస్తున్నా యన్నారు. పంట చేలపై దాడి చేస్తున్నాయని వాపో తున్నారు.

గ్రామాల్లో ప్రజలపై కోతులు దాడులకు దిగుతున్నాయి. మందలుగా సంచరిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. కోతులకు పిల్లలు భయపడి ఆరుబయటకు వెళ్లలేకపోతున్నారు. ఇళ్ల పైన తిరుగుతున్న కోతులను తరుముతుంటే ఎదురు తిరుగుతున్నాయని, మీద పడి గాయపరు స్తున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో కోతులు దాడి చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి వారానికి ఒకరైన కోతుల దాడిలో గాయపడి చికిత్స కోసం వస్తున్నారు. నిత్యం ఏదో ఒక గ్రామంలో కోతుల దాడి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో తూంపల్లి, పెద్దవాల్గోట్ వివిధ గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో రూ. వేలకు వేలు ఖర్చు చేసి కోతులను బంధించి అడవుల్లో వదిలి పెట్టారు. అయినా కోతుల బెడద తగ్గడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాల్లో కోతుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామంలో కోతులు విపరీతంగా ఉన్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా కోతులు గుంపులు గుంపు లుగా సంచరిస్తున్నాయి. కోతులతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నాం. మందలుగా సంచరిస్తూ ప్రజ లపై దాడి చేసి గాయపరుస్తున్నాయి.

– భీమన్న, తూంపల్లి

కోతుల బెడద ఉంది



గ్రామాల్లో కోతుల బెడద తీ వ్రంగా ఉంది. కోతులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలో నుం చి ఆహార పదార్థాలను ఎ త్తుకెళ్తున్నాయి. తరుము తుంటే ఎదురు తిరిగి దాడికి దిగుతున్నాయి. గ్రా మాల్లో కోతుల బెడదను నివారించడానికి తగిన చ ర్యలు తీసుకోవాలి.

– సాయారెడ్డి, సిరికొండ



గడ్కోల్‌లో కురుస్తున్న వర్షం

సిరికొండలో భారీ వర్షం

సిరికొండ: మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షంతో వాగులు, ఒర్రెల్లో నీటి ప్రవాహం పెరిగింది. గడ్కోల్, న్యావనంది, చీమన్‌పల్లి, ముషీర్‌నగర్, తాళ్లరామడుగు, కొండా పూర్, నర్సింగ్‌పల్లి తదితర గ్రామాల్లో మొక్కజొన్న కోతలు నడుస్తున్నాయి. వర్షా నికి మక్కలు తడవ కుండా కాపాడుకోవ డానికి అన్నదాతలు అవస్థలు పడ్డారు. ప్రతి రోజు వర్షం కురుస్తుండటం తో మక్కలు ఆరబెట్టడం కష్టంగా ఉందని రైతులు వాపోతున్నారు. వర్షం వల్ల వరి పొలాలకు బాగానే ఉన్నా ఆరుతడి పంటలకు ఇబ్బంది అవుతోంది.



క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

నిజామాబాద్ నాగారం: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని ఎస్‌ఆర్‌ఐలు ఎం.సురాజ్, సీ హెచ్ ఉదయ్‌కుమార్ అన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల కు వెళ్తున్న క్రీడాకారులకు వీరు రూ.70వేలు విలువ చేసే 150 స్పోర్ట్స్ డ్రెస్‌లను వ్యాయామ ఉపాధ్యాయులకు ఆదివారం అందజే శారు. కార్యక్రమంలో నిజామాబాద్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జె. రాజకుమార్‌రె డ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్‌రెడ్డి, మోతె గంగారెడ్డి, శ్యామ్, అశోక్ రెడ్డి, వ్యాయామ ఉపా ధ్యాయులు ప్రేమ్‌కుమార్, అనురాధ, గణేశ్, శ్రీ కాంత్, మధు, సాయిలు, సీనియర్ క్రీడాకారులు శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.